నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని టీజీఎస్పీడీసీఎల్ ఫలక్‌నుమా సీబీడీ ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ సీఆర్పీఎఫ్ టోటల్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం రెండు 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అలాగే 11 కేవీ అలియాబాద్ విద్యుత్ ఫీటర్ పరిధిలోని అలియాబాద్, షంషీర్ గంజ్ తదితర ప్రాంతాల్లో శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న డీహెచ్ డాక్టర్ రవీంద్రనాయక్

సుల్తాన్‌బజార్: తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్–1 రాష్ట్ర కమిటీ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ సభ శుక్రవారం కోఠి డీఎంహెచ్ఎస్‌లోని క్యాంపస్‌లో జరిగింది. ముఖ్యఅతిథులుగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్, టీపీసీసీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ హాజరై డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సంఘం ఉద్యోగుల సంక్షేమానికి, హక్కుల కోసం చేస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. సంఘం అధ్యక్షుడు సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.రాజశేఖర్, ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర్‌రావు, రవిచందర్, రవీందర్, కృష్ణారావు, సందీప్, మచ్చ గిరి పాల్గొన్నారు.

సన్మానం


ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్‌ను సత్కరిస్తున్న ఎస్ఆర్.లక్ష్మణ్‌రావు

అబిడ్స్: షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్‌ను బజరంగ్‌సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఆర్.లక్ష్మణ్‌రావ్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఇటీవల నూతన ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగం రవీందర్ మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తానన్నారు.

కార్యకర్తలే పార్టీకి పునాది


మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కురాకుల కృష్ణ

గోల్కొండ: కార్యకర్తలే పార్టీకి పునాది లాంటి వారని టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కార్వాన్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కురాకుల కృష్ణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాజ సేవతోనే గుర్తింపు



గోల్కొండ: సమాజ సేవతోనే గుర్తింపు లభిస్తుందని తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర చైర్మన్ మహ్మద్ నజీబ్ అన్నారు. ఆర్గనైజేషన్ సమాజ సేవలో విజయవంతంగా 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం టోలిచౌకిలోని టీఎఫ్‌సీవో కార్యాలయంలో చైర్మన్ మహ్మద్ నజీబ్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. షహబాజ్, ఆమేద్, నైన్, తౌఫిక్, సమీర్, షఫీ తదితరులున్నారు.

రెడ్‌హిల్స్ డివిజన్ అధ్యక్షుడిగా ధరమ్ సింగ్


ధరమ్ సింగ్‌ను అభినందిస్తున్న గౌతమ్ రావు

నాంపల్లి: బీజేపీ రెడ్‌హిల్స్ డివిజన్ అధ్యక్షుడిగా ధరమ్ సింగ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.శ్రీకాంత్, కో రిటర్నింగ్ అధికారులు పందిర్ల ప్రసాద్, చిట్టి శ్రీధర్ వెల్లడించారు. ధరమ్ సింగ్ శుక్రవారం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు చేతుల మీదుగా నియామకపు పత్రాన్ని అందుకున్నారు. హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ సాయి, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి కాంతికిరణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొల్లూరు క్రాంతి హాజరై ధరమ్ సింగ్‌ను అభినందించారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు గంటల కొద్ది క్యూలో నిల్చున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుద్దీపాలు, పూలతో ఆలయాలను అందంగా ముస్తాబు చేశారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


జియాగూడ రంగనాథ స్వామిని దర్శించుకున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


రంగనాథ ఆలయంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్


సంతోష్‌నగర్‌లో..


చెన్నకేశవ స్వామి ఆలయంలో.. లింగోజీగూడ కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న చైర్మన్ మహేష్‌గౌడ్



చార్మినార్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నేత్ర దర్శనం


పూజల్లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ప్యారసాని వెంకటేష్


జిన్సీచౌరాహీ ఆలయంలో.. ఏఐసీసీ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్


రక్షాపురం శివాలయ వేంకటేశ్వర స్వామి ఆలయంలో..


చార్మినార్ బాలాజీ మందిరంలో.. పోటెత్తిన భక్తులు


అలంకరణలో జియాగూడ రంగనాథ స్వామి ఆలయం


వేడుకల్లో కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్, జీహెచ్ఎంసీ సర్కిల్-9 డీసీ సరళ


పూజలకు హాజరైన దైవాజ్ఞశర్మ, ఎస్‌టీ చారి, శేషాచారి తదితరులు


పూజల్లో బీజేపీ నాయకుడు ఉమామహేంద్ర,సురేందర్


పూజల్లో చార్మినార్ జెడ్సీ వెంకన్న నాయక్


పూజల్లో శ్రీకాంత్‌చారి తదితరులు


సంగం ఆలయంలో స్వామి వారి సేవలో అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి


లాల్‌దర్వాజాలో..బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్‌ను సన్మానిస్తున్న చైర్మన్ లెనిన్ బాబు


మల్లేపల్లి ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలో సంజూ యాదవ్‌ను సత్కరిస్తున్న అర్చకులు రాజు


పూజల్లో కోట్ల అలీజాలోని కోట మైసమ్మ అధ్యక్షుడు రాయికోటి బాబురాజా


గౌలిపురా కోదండ రామస్వామి ఆలయంలో.. కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, జితేంద్ర


వేడుకల్లో బహదూర్‌పురా తహసీల్దార్ చంద్రశేఖర్


వైకుంఠ ద్వారంలో లక్ష్మీనృసింహుని కింద నుంచి ఆలయ ప్రవేశం చేస్తున్న భక్తులు


ఎస్ఎస్‌కే సమాజ్ ద్వార ప్రసాద పంపిణీ


ఆసిఫ్‌నగర్ దాయిబాగ్ బాలాజీ హనుమాన్ మందిరంలో..


దబీర్‌పురా కోమటివాడిలో..

ముగ్గుల పోటీలు




ఆంధ్రా విద్యాలయాలో..

జియాగూడ: ఇంద్రాణి మహా విద్యాలయ్ స్కూల్ ఆవరణలో శుక్రవారం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు ఇంద్రాణి మహా విద్యాలయ్ కరస్పాండెంట్ మిథిలేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడీ ఇంద్రాణి, ఇన్‌చార్జి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

అఫ్జల్‌గంజ్: అబిడ్స్ కట్టెలమండిలోని ఆంధ్రా విద్యాలయా పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులకు తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతిని చాటే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు మంజుల, సంగీత, కవిత, ప్రియ, జ్యోతి, సునిత, హేమ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

యాకుత్‌పురా: సుల్తాన్‌షాహిలోని శాలిబండ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాల, బేరూన్ గౌలిపురా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ముగ్గులు వేసి, గంగిరెద్దు, హరిదాసు వేషధారణలో అలరించారు. హరినారాయణ, రమాదేవి, అనురుద్‌రావు, మధుసూదన్‌రావు, డాక్టర్ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ సైనికులకు ప్రాధాన్యం



గన్‌ఫౌండ్రీ: కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ సైనికులకు ఎంతో ప్రాధాన్యం దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంతోష్‌రెడ్డి అన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా విశ్రాంత సైనికుడు గిరి శ్రీనివాస్‌రెడ్డి విజయం పొందిన సందర్భంగా ఆయన శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబును కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ.. నేడు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఒక మాజీ సైనికుడు గెలవడం, మరో మాజీ సైనికుడికి పార్టీలో పదవి ఇవ్వడం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ సైనికులకు పెరుగుతున్న ప్రాముఖ్యతకు నిదర్శనమన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులు నవీన్, ఆయేషా, అదనపు కార్యదర్శి బూక్యా, సభ్యులు నీరజన, వంశీధర్, యామిని, రాజేశ్వర్ పాల్గొన్నారు.

అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్


చాదర్ అందజేస్తున్న ఈటల రాజేందర్

చార్మినార్: అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్‌ను సమర్పించాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ శుక్రవారం బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బక్రీకి అందజేశారు. అజ్మీర్ షరీఫ్ దర్గాలో సూఫీ సెయింట్ హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తి ఉర్సు ఉత్సవాలను పురస్కరించు కొని ఈటల రాజేందర్ తనకు ఈ చాదర్‌ను అందజేశారని మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తెలిపారు. చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు అలీ అల్ గుత్మీ తదితరులు పాల్గొన్నారు.

అప్పు విషయంలో గొడవ.. అన్నను చంపిన తమ్ముడు

అబిడ్స్: అప్పు విషయంలో వరుసకు అన్న అయిన వ్యక్తిని అతని తమ్ముడు తన మిత్రుడితో కలిసి హత్య చేశాడు. గుడిమల్కాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ బి.రాజుతో కలిసి కుల్సుంపురా ఏసీపీ మునావర్ వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా పెబ్బేర్‌కు చెందిన అరుణ్(35), భాస్కర్ వరుసకు సోదరులు. అరుణ్ భోజగుట్టలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. హఫీజ్‌పేట్‌కు చెందిన భాస్కర్ వద్ద రూ.30 వేలు అప్పు తీసుకుని చెల్లించడం లేదు. భాస్కర్ 7వ తేదీన రాత్రి మిత్రుడు షేక్ ఇస్మాయిల్‌తో కలిసి అరుణ్ దగ్గరకు వచ్చారు. అప్పు విషయమై భాస్కర్, షేక్ ఇస్మాయిల్‌లు అరుణ్‌తో గొడవకు దిగారు. భాస్కర్, ఇస్మాయిల్‌లు నైలాన్ తాడుతో అరుణ్‌కు ఉరేసి హత్య చేశారు. బుధవారం తెల్లవారుజామున అరుణ్ మృతదేహాన్ని భోజగుట్టకు ఆటోలో తీసుకొచ్చి రోడ్డుకు సమీపంలో పడవేసి వెళ్లిపోయారు. అనుమానంగా తిరుగుతున్న భాస్కర్, ఇస్మాయిల్‌ను గుడిమల్కాపూర్ రింగ్‌రోడ్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో అరుణ్‌ను హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. గుడిమల్కాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.